క్లుప్తంగా

రేషన్ కార్డుదారులకు కంది పప్పు, రాగులు పంపిణీ

బనగానపల్లె రూరల్ : రేషన్ కార్డుదారులకు శుక్రవారంబియ్యంతో పాటు కిలో కందిపప్పు, రాగులు పంపిణీ చేశారు. కందిపప్పు కిలో రూ. 170–200 వరకు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం రూ.67 పంపిణీ చేస్తుండడంతో పేదలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. మండలంలో సుమారు 30,300 మంది వరకు రేషన్‌కార్డుదారులు లబ్ధిపొందనున్నారు. ఈ నెల 17వ తేదీ వరకు ఎండీయూ వాహనాల ద్వారా ఇంటి వద్దకు వచ్చే ఆపరేటర్లు రేషన్‌బియ్యంతో పాటు కంది పప్పు, రాగులు, చెక్కెర పంపిణీ చేస్తారని తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన

బేతంచెర్ల: పట్టణంలోని బైటిపేట, శ్రీనగర్ కాలనీల్లో వేసిన సీసీ రోడ్లను జిల్లా క్వాలిటి కంట్రోలు అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వల నాణ్యతను పరిశీలించారు.

క్రీడా దుస్తులు పంపిణీ

బేతంచెర్ల: పట్టణానికి చెందిన పారిశ్రామిక వేత్త నారాయణ స్వామి శుక్రవారం ప్యాపిలి మండలానికి చెందిన కబడ్డీ క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రస్సు పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రామ సుబ్బయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, మద్దిలేటిస్వామి చైర్మన్ రామచంద్రుడు, సర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి వైఎస్సార్‌సీపీనాయకులు నాగేశ్వరరెడ్డి, సత్యం రెడ్డి తదితరులు రామసుబ్బయ్య మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రబీ పంటల వివరాలు నమోదు చేయించుకోండి

కోవెలకుంట్ల: ఈ ఏడాది రబీ సీజన్‌లో సాగు చేసిన వివిధ పంటల వివరాలను రైతులు ఈ క్రాఫ్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నిరంజన్ సూచించారు. శుక్రవారం స్థానిక ఏఓ కార్యాలయంలో సచివాలయ వ్యవసాయశాఖ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. శనివారం నుంచి మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రబీ పంటల నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరాలంటే పంటల నమోదు తప్పనిసరి అని, రైతులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

మిరప సాగులో మెలకువలు పాటించాలి

కొలిమిగుండ్ల: మిరప సాగు రైతులు మెలకువలు పాటించాలని కోవెలకుంట్ల ఉద్యాన శాఖాధికారిణి ధరణి సూచించారు. శుక్రవారం బిఉప్పలూరు, హనుమంతుగుండం, బి తాడిపత్రి గ్రామాల్లో సాగు చేసిన మిరప పంటలను పరిశీలించారు. పంటకు రసం పీల్చే పురుగు ఉధృతితో పాటు బూడిద తెగులు సోకిందని, అప్రమత్తంగా ఉండాలని ఆమె రైతులకు సూచించారు. రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు, బ్లూ, తెలుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి వంద చొప్పున ఏర్పాటు చేసుకోవాలన్నారు. బూడిద తెగులు నివారణకు టేబుకొనజోల్ ఐదు గ్రాములకు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

నేటి నుంచి ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

డోన్ టౌన్ : ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం శని, ఆదివారాలు చేపడుతున్నట్లు తహసీల్దార్ విద్యా సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు రెండురోజులపాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు నమోదుకు ఫారం6, చేర్పులు, మార్పులు, తొలగింపునకు ఫారం 7,8లను ఉపయోగించాలని సూచించారు.

క్రీడా బ్యానర్‌ను ప్రారంభించిన ఎంపీడీఓ

డోన్ రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్‌ను ఎంపీడీఓ శ్రీనివాసులు ప్రారంభించారు. క్రీడలు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని,అర్హత ఉన్న వారందరూ కూడ ఆన్‌లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ జయరాం, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణన బీసీలకు వరం

డోన్ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణన బీసీలకు వరంలాంటిదని అరెకటిక రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గౌతమ్,మున్సిపల్ కౌన్సిలర్ వేణుగోపాల్‌లు అన్నారు. ఈ మేరకు వారు శుక్రవారం పట్టణంలో అరెకటిక సంఘీయులకు అవగాహన కల్పిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అరెకటిక నాయకులు శ్రావణ్,కాశిరాజు,హీరాలాల్, వీరేంద్ర,,చైతన్య తదితరులు పాల్గొన్నారు.


నందివర్గంలో బయోమెట్రిక్ ద్వారా వైఎస్సార్ పింఛన్‌కానుక పంపిణి చేస్తున్న వార్డు వలంటీర్


ముక్కమల్లలో మహిళకు వితంతువు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మహబూబ్ బాషా


పింఛన్ సొమ్ము అందజేస్తున్న సచివాలయం ఉద్యోగి రమేష్

పండుగలా సాగిన పింఛన్ పంపిణీ

- తెల్లవారు జాము నుంచే ప్రారంభించిన వలంటీర్లు
- తలుపుతట్టి పింఛన్ సొమ్ము అందజేత
- సంతోషం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

డోన్ టౌన్/బేతంచెర్ల : సామాజిక పింఛన్ల పంపిణీలో డోన్ మున్సిపాలిటీ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలోని 16 సచివాలయ పరిధిలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల తదితర రకాల 5,522 పింఛన్లు ఉండగా శుక్రవారం తెల్లవారు జాము నుంచి సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పంపిణీ ప్రారంభించారన్నారు. మొదటి రోజే 4,850 మందికి అందజేసి 87.83 శాతంతో నంద్యాల జిల్లాలో టాప్‌లో నిలిచినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా బేతంచెర్ల మండలంలో వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ తెల్లవారు జాము నుంచి సాగింది. వలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్ల తలుపులుతట్టి పింఛన్ సొమ్ము అందజేశారు. మొదటిరోజే 78.96 శాతం పంపిణీ జరిగిందని ఎంపీడీఓ వెంగన్న, నగర కమిషనర్ రమేష్ బాబు తెలిపారు.


ఎం.పేండేకల్లు గ్రామంలో పెన్షన్ కానుకను అందజేస్తున్న దృశ్యం

కొలిమిగుండ్ల/బనగానపల్లె రూరల్/సంజామల: సామిజిక పింఛన్ పంపిణీ డిసెంబర్ 1వ తేదీన పండుగలా సాగింది. తెల్లారకముందే వలంటీర్లు పింఛన్ పంపిణీ చేపట్టారు. లబ్ధిదారుల ఇళ్ల తలుపులుతట్టి... ఆప్యాయంగా పలకరించి పింఛన్ సొమ్ము అందజేయడంతో అవ్వతాతలు, దివ్యాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. బనగానపల్లె మండలంలో 12,661 మంది లబ్ధిదారులు ఉండగా 83 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు. సంజామల మండలంలో 11 గ్రామ సచివాలయ పరిధిలో పింఛన్ లబ్ధిదారులు 5290 ఉండగా మొదటి రోజే 3720 మందికి వలంటీర్లు పింఛన్ సొమ్ము అందజేశారు. 75 శాతం పంపిణీ పూర్తి చేశారని ఎంపీడీఓ నాగకుమార్ తెలిపారు.

భార్య, భర్తలపై కేసు నమోదు

కోవెలకుంట్ల: మండల పరిధిలోని అమడాలకు చెందిన భార్య,భర్తలపై శుక్రవారం కేసు నమోదైంది. ఎస్ఐ వెంకటరెడ్డి సమాచారం మేరకు గ్రామానికి చెందిన లక్ష్మి కుళాయప్ప, సుజాత దంపతుల కుమార్తె మూడేళ్ల క్రితం ఆత్మహత్యకు పాల్పడింది. తమ కుమార్తె మృతికి గ్రామానికి చెందిన పెద్దనాగప్ప, అతని తమ్ముడి కుమారుడు నరేష్ కారణమని ఈ దంపతులు కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలో పొలంలో సాగునీరు మళ్లించుకుంటున్న పెద్ద నాగప్ప, భార్య జయమ్మ, నరేష్‌పై కొడవలితో లక్ష్మి కుళాయప్ప, సుజాత దంపతులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో జయమ్మ, పెద్దనాగప్పకు గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

డోన్ టౌన్ : పట్టణంలోని చాకిరేవు మిట్ట వద్ద శుక్రవారం రాత్రి రెండు బైకులు డీ కొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి.మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన శివ,శ్రీను ఒక బైకుపై, మరోక బైకుపై గోసానిపల్లెకు చెందిన వినోద్ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వినోద్ తలకు తీవ్ర గాయం అవ్వగా కర్నూలుకు తరలించారు. శివ, శ్రీనుకు స్వల్ప గా యాలయ్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రాతిదూలం పోటీల పోస్టర్ల ఆవిష్కరణ

బనగానపల్లె : మండలంలోని పసుపల గ్రామ సమీపంలో ఉన్న గుండం మల్లికార్జున స్వామి ఆలయం ఆవరణలో ఈ నెల 11న జరిగే అంతర్ రాష్ట్ర ఆరు పండ్ల లోపు వృషభరాజముల బలప్రదర్శన పోస్టర్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పట్టణంలోని ఆయన స్వగృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ నాయకులు గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, అవుకు బనగానపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు కాటసాని తిరుపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ టి రాజేశ్వరప్ప, సర్పంచ్ మోహన్‌బాబు, పాణ్యం మాజీ జెడ్పీటీసీ సభ్యులు సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాపన్న తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

ఎమ్మెల్యే కాటసానికి కృతజ్ఞతలు

బనగానపల్లె:అవుకు మండలం గోకులదిన్నె గ్రామానికి చెందిన గుర్రప్ప, సౌమ్య దంపతులు శుక్రవా రం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని స్వగృహంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆ దంపతుల కూతురు హర్షిత గుండెకు రంధ్రం ఏర్పడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరువ తీసుకున్నారు. ఈ నెల 30న అవుకు టన్నెల్‌ను ప్రారంభించేందుకు వచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షిత చికిత్స నిమిత్తం రూ. లక్ష అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి మీ సాయం మరువమని పూలమాల వేసి కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్ఐవీ అంటువ్యాధి కాదు

డోన్ : హెచ్ఐవీ/ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అపోహలు వీడాలని సూచించారు. శుక్రవారం ప్రభుత్వ జెడ్పీబాలికల ఉన్న పాఠశాల ఆవరణలో హ్యాండ్ స్వచ్ఛంద సహకార సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైతన్యంతోనే హెచ్ఐవీ నిర్మూలన సాధ్యమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మైమున్నిసా, ప్రభుత్వా సుపత్రి సూపరింటెండెంట్ హనీఫ్, ప్రభుత్వ వైద్యులు శశికుమార్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి/డోన్ టౌన్:స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ భారతి ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రం బేతంచెర్లలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గొరిపేటలో అర్బన్ హెల్త్ సెంటర్ నుంచి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి తంగమని

కోవెలకుంట్ల/సంజామల/బనగానపల్లె: హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇన్‌చార్జ్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ చేపట్టి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రం సంజామలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని డాక్టర్ కృష్ణ కుమారి ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్ర నుంచి బస్టాండ్ వరుకు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. బనగానపల్లెలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం జరిగింది. ప్రిన్సిపాల్ సాలేహా బేగం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అవుకు-3 గ్రామ సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ, అవుకు సొసైటీ చైర్‌పర్సన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు చల్లా రఘునాథ్ రెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డితో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటివద్దకు వెళ్లి అమ్మా బాగున్నావా.. అక్కా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్దిదారులకు అందజేశారు. ఈ వివరాల మేరకు సంక్షేమ పథకాల వర్తించాయా.. లేదా అని ఆయా కుటుంబాల సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజలు విన్నవించిన సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు, గ్రామీణ ప్రజలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో పల్లెలను పట్టణాలతో సమానంగా తీర్చిదిద్దుతున్నామని గుర్తు చేశారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ఉన్న ఊర్లోనే ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి, పీఆర్, ట్రాన్స్ కో ఏఈలు వెంకట రమణ, పక్కీరయ్య, ఎంఈఓ శ్రీధర్ రావు, సర్పంచ్ మందా గుర్రమ్మ, ఈఓ అశ్విన్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా చరణ్ రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి, సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, బలిజ సంఘం నాయకులు రామన్న, కంపిలి నారాయణ, కృష్ణమూర్తి, వేటూరి రమణ, హరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చిత్రంలో చల్లా కుటుంబ సభ్యులు

ముస్లింల అభివృద్ధికి కృషి

ముస్లిం సోదరుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హామీ ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముస్లిం వీధిలోని జామియా మసీదును ఎమ్మెల్యే సందర్శించారు. మసీదుకు చేరుకున్న ఎమ్మెల్యేకు, చల్లా కుటుంబ సభ్యులకు ముస్లింలు ఘనంగా స్వాగతం పలికారు. కొండమీద దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈద్గాకు ఫెన్సింగ్, రస్తా ఏర్పాటు చేయించాలని ముస్లింలు ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా ఊరి బయట ఉన్న కబరస్తాన్‌కు(శ్మశాన కాంపౌండ్ వాల్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వివాహాలు జరుపుకోవడానికి సరైన వేదిక లేదని ముస్లింలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. 15 రోజుల్లోగా ఈద్గా, కబరస్తాన్‌కు ఫెన్సింగ్ పనులు సొంత నిధులతో ప్రారంభిస్తానని కాటసాని హామీ ఇచ్చారు. షాదీఖానాకు సరైన ప్రదేశాన్ని ఎంచుకుంటే సీఎం దృష్టికి తీసుకెళ్లి షాదీఖానా నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. దీంతో ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.


జామియా మసీదులో ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని


అభివృద్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న చలం రెడ్డి


వైఎస్సార్‌సీపీ ఆవిష్కరిస్తున్న


కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీరాములు

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

డోన్ టౌన్ : బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, ఆ దిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అలెస్కో కోర్డినేటర్ రఘురామిరెడ్డి, మండల విద్యాధికారి ప్రభాకర్ సూచించారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక కొత్తపేటలోని జెడ్పీ హైస్కూల్‌లో వారు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్య అభివృద్ధి చెందినప్పుడే దేవం అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా మల్లెంపల్లె, వెంకటాపురం తదితర గ్రామాల్లో హెచ్ఎంల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.


విద్యార్థుల ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

పండ్ల తోటలు సాగు చేయాలి

కోవెలకుంట్ల:మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి అనుసంధానంగా ఉద్యానవనశాఖ కింద రైతులు విరివిగా పండ్ల తోటలను సాగు చే యాలని ఆ పథకం అంబుడ్స్‌మెన్ సురేంద్ర సూచించారు. శుక్రవారం మండలంలోని అమడాల, సొదరదిన్నె, కోవెలకుంట్ల ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన పండ్ల తోటలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందశాతం సబ్సిడీతో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. మామిడి, సపోట, జామ, చీని, నిమ్మ తదితర పండ్ల తోటలను సాగు చేస్తే భవిష్యత్తులో ఆర్థిక లాభం చేకూరుస్తాయని వెల్లడించారు. అనంతరం స్థానిక ఉపాధి కార్యాలయంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అడిగిన వారందరికీ ఉపాధి పనులు చూపించాలన్నారు.కార్యక్రమంలో ఏపీఓ శ్రీవిద్య, జేఈ మగ్బుల్ ఉసేన్,టెక్నికల్ అసిస్టెంట్లు భరత్‌రెడ్డి, ఫకృద్దీన్, రాధాదేవి, ఉసేన్‌బాషా పాల్గొన్నారు.


పండ్ల తోటలను పరిశీలిస్తున్న అంబుడ్స్‌మెన్ సురేంద్ర

మహిళల సంక్షేమానికి సీఎం పెద్ద పీట

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేశారని, వైఎస్సార్ చేయూత, ఆసరా, 0 వడ్డీ పథకాలతో ఆర్థిక భరోసా కల్పించారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సీతారామాపురంలో పల్లెకు పోదాం కార్యక్రమం ఎంపీడీఓ వెంగన్న, ఈఓఆర్డీ వెంకట రంగ నాయక్, సీతారామాపురం, శంకరాపురం సర్పంచ్‌లు చిట్టి వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయ పరిధిలోని గ్రామల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించిన వివరాల రూ. 29.87 కోట్ల బోర్డును చైర్మన్ చలం రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు గూని నాగరాజు, చంద్రశేఖరయ్య, పుల్లయ్య, రమణారెడ్డి, శేషిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పులు వచ్చాయని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బొర్రా మల్లికార్జునరెడ్డి, ఏపీ ఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక సచివాయం ఆవరణలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ గద్దం భువనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, న్యాయవాది నాగభూషణ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సోమశేఖర్, గాజుల నరసింహులు, వెంకటనారాయణ, మస్తాన్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

డోన్ రూరల్ : మండల పరిధిలోని యు.కొత్తపల్లిలో శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. యు.కొత్తపల్లి గ్రామానికి ప్రభుత్వం రూ.20కోట్లు ఖర్చు చేసిందని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామచంద్రుడు, కోఆప్షన్ నెంబర్ హుసేన్, ఈఓఆర్డీ జయరాం తదితరులు పాల్గొన్నారు.

డోన్ : సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవన స్థితిగతులను సమూలంగా మార్చివేసి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. 5వ సచివాలయం పరిధిలోని 7, 8 వ వార్డులలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరాలు బోర్డును ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట్రామిరెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్‌హుసేన్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, కౌన్సిలర్లు మౌళాళి, ఫాతిమాభీ, కోఆప్షన్ సభ్యుడు రఫీ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎస్ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. రామకృష్ణాపురం గ్రామంలోని సచివాలయం వద్ద సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల ఫ్లెక్సీ, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్ర, రవికుమార్, ఈశ్వరయ్య గోపాల్‌రెడ్డి, జయకృష్ణ, మధు, భూషణం తదితరులు పాల్గొన్నారు.

అవుకు: మండల పరిధిలోని ఉప్పలపాడులో ఎంపీడీఓ వేంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓతో కలసి సంక్షేమం, అభివృద్ధి వివరాల బోర్డును వైఎస్సార్ సీపీ సీనియర్ నేత చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత పథకాలు అందజేసిన జగన్ మోహన్‌రెడ్డి మరోమారు సీఎం చేసుకుందామని చల్లా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ వేంకటేశ్వర్లు, ఏపీఎం విజయ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంజామల: మండల పరిధిలోని ముక్కమల్ల గ్రామ సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి వివరాల బోర్డును ఎంపీడీఓ నాగకుమార్ తదితర అధికారులతో కలసి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పోచా వెంకట రామిరెడ్డి, సర్పంచ్ రమాదేవి, వెఎస్సార్‌సీపీ నాయకులు శనివారపు వెంకట సుబ్బరెడ్డి, పోచా రామిరెడ్డి, తిరపతి రెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ముక్కమల్ల గ్రామానికి సంబంధించి సంక్షేమ పథకాలు, అభివృద్ధికి రూ.24.70 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని పోచా వెంకట రామిరెడ్డి, గుర్తు చేశారు.


సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న చల్లా


లబ్ధిదారులకు బ్రోచర్‌ను అందజేస్తున్న దృశ్యం


వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కారిస్తున్న నాయకులు

నేడు పెరుసోములలో

'పల్లెకు పోదాం'

సంజామల: మండల పరిధిలోని పెరుసోముల గ్రామంలో శనివారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగకుమార్ తెలిపారు. అధికారులు గ్రామానికి చేరుకొని సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ డిస్‌ప్లే బోర్డ్‌ను ఆవిష్కారించి, ప్రభుత్వం పనితీరును ప్రజలకు వివరిస్తారన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు, వలంటీర్లు హాజరుకావాలని ఎంపీడీఓ సూచించారు.